# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం | 22 | మే | 2025 | పేజీలు: 3


## ఉపాధి హామీ పథకం పనులు ఆకస్మిక తనిఖీ

అదిలాబాద్ రూరల్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సుడిగాలి పర్యటన



2

రాజీవ్ యువ వికాసం ప్రక్రియ

# త్వరలోనే పూర్తి

## యూనిట్‌లు మంజూరు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో మే 21, (ప్రజా జ్యోతి) రాజీవ్ యువ వికాసం ప్రక్రియ త్వరలోనే పూర్తి చేస్తామని, యూ నిట్ లు కూడా త్వరలో మంజూరు చేసి లబ్ధిదారుల కు పంపిణీ చేసేందుకు సన్నాహా లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. రాజీవ్ యువ వికాసం, ఉల్లాస్, బడి బాట, ఓపెన్ స్కూల్ లకు సం బంధించి వివిధ రకాల అంశా ల పై జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం ఐటిడిఎ పిఓ, అద నపు కలెక్టర్, సబ్ కలెక్టర్, ఆర్డీ ఓ, డిఆర్ డిఓ పిడి జిల్లా అధి కారులు, మున్సిపల్ కమి షన ర్, ఎంపీడీవో లు, ఎంపీ ఓ లు, పంచాయితి సెక్రటరీ లు, ఆర్ పి, ఆర్ పి లు, ఎల్ డి ఎం , త దితర అధికారులతో టెలి కా న్ఫరెన్స్ నిర్వహించి పలు అం శాల పై ఆరా తీసి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా రాజీవ్ యు వ వికాసం పథకం కింద దరఖా స్తులు

..మిగతా 2లో



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి

# ఘన నివాళి

రామకృష్ణాపూర్, మే 21, (ప్రజాజ్యోతి): భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ అని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. రాజీవ్ గాంధీ హయాంలో ఐటీ సెక్టార్ యువతకు 18 సంవత్సరాలకు ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో భాగం చేశారని అన్నారు. టెలికాం, విద్యా, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులకు రాజీవ్ గాంధీ ఆధ్యుడని గుర్తు చేశారు. అనంతరం జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన మహా నాయకుడని, విద్యారంగంలో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకువచ్చారని సూచించారు. ఎమ్మెల్యేలు ఎంపీలు ఒక పార్టీ నుండి మరొక

..మిగతా 2లో

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

రామకృష్ణాపూర్, మే 21, (ప్రజాజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణకు, ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు గ్రామస్థాయిలో రోడ్డు భద్రతా గ్రామ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు పట్టణ ఎస్సై జి రాజశేఖర్ చెప్పారు. రామగుండం కమీషనర్ అఫ్ పోలీస్ సీపీ అంబార్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డిసిపి భాస్కర్ ఉత్తర్వుల ప్రకారం, బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ పర్యవేక్షణలో, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్సై జి రాజశేఖర్ పోలీస్ సిబ్బందితో కలిసి బుధవారం బొక్కలగుట్ట గ్రామంలో రోడ్డు భద్రత కమిటీ కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదలకు గురికాకుండా వాహనదారులు తప్పనిసరిగా పాటించవలసిన ట్రాఫిక్ నియమాల కోసం వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలను, యువకులను, వాహనదారులను కలిపి రోడ్డు భద్రత గ్రామ కమిటీగా ఏర్పాటు చేసి గ్రామంలోని కిషన్ ని కమిటీ అధ్యక్షుడిగా నియమిచడం జరిగిందని ఎస్సై రాజశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకయ్య, హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, కానిస్టేబుల్ సురేష్, రవి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



